# పోలీస్ స్టాల్ షురూ

## చిన్నపిల్లల సైకిల్ ఎక్కి కమిషనర్ సంబురం




అఖిల భారత పారిశ్రామిక ఎగ్జిబిషన్‌లో మంగళవారం రాత్రి నగర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోలీస్ స్టాల్‌ను కమిషనర్ అనురాగ్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోలీస్ స్టాల్‌లో ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరు, ట్రాఫిక్ పోలీసుల విధుల గురించి తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. ఎగ్జిబిషన్ సందర్శకులు పెరిగిపోతుండటంతో ట్రాఫిక్ సమస్యతోపాటు శాంతి భద్రతల కోసం అదనపు సిబ్బంది ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్రాఫిక్ గురించి ప్రజల్లో అవగాహన పెంచేందుకు, ముఖ్యంగా విద్యార్థుల్లో ట్రాఫిక్ పనితీరు తెలియజేసేందుకు ఈ ట్రాఫిక్ స్టాల్ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నపిల్లల సైకిల్ తొక్కి సరదాగా గడిపారు.

–నాంపల్లి, టీ మీడియా

